క్లుప్తంగా

వేడుకగా మహాలక్ష్మమ్మ తిరునాళ్ల


ప్రత్యేక పూలతో మహాలక్ష్మమ్మకు అలంకరణ

అల్లూరు: స్థానిక ఆర్‌డీఆర్ కాలనీలో మహాలక్ష్మమ్మ అమ్మవారి తిరునాళ్లను శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సద్ది నైవేద్యాన్ని సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూలంకరణతో, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అర్ధరాత్రి దాటాకా అమ్మవారి గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి రూ.10 వేలు పింఛన్ మంజూరు


కిడ్నీ బాధితురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్, కౌన్సిలర్

ఆత్మకూరు: అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పింఛన్లు మంజూరు అవుతున్నాయని, రాజకీయాలకు అతీతంగా సిఫారసులు లేకుండా మంజూరు అవుతున్న పింఛన్లపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని 7వ వార్డు తూర్పువీధిలో బత్తిన కృష్ణవేణమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకునే పరిస్థితి నెలకొంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో ఆ కుటుంబ ఇబ్బందులను కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగం, బూత్ కమిటీ మేనేజరు జమీర్ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సచివాలయంలో ఆమె పేరు నమోదు చేయించి డయాలసిస్ పింఛన్ మంజూరు చేయించారు. దీంతో శుక్రవారం వార్డు వలంటీరు లక్ష్మీకాంతం, సయ్యద్ జమీర్ బాధితురాలు కృష్ణవేణమ్మకు రూ.10 వేలు పింఛన్ అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న మాజీ ఎంపీ, ఆత్మకూరు ఎమ్మెల్యే

మర్రిపాడు: మండలంలోని చాబోలు గ్రామానికి చెందిన నరసాపురం తిమ్మయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం బ్రాహ్మణపల్లిలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద వారందరిని ఆదుకునే లక్ష్యంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేసి బాధితులను ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత కృష్ణప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

గడప గడపకు కరపత్రాల పంపిణీ


ఆత్మకూరు 8వ వార్డు పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి తదితరులు

ఆత్మకూరు: పట్టణంలోని పలు వార్డుల్లో గడపగడపకు సీఎం జగనన్న, ఎమ్మెల్యే విక్రమన్న సందేశం కరపత్రాలను పార్టీ నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు కౌన్సిలర్లు పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డితో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు కరపత్రాలను పంపిణీ చేస్తూ జగనన్న పాలన మరోసారి రాష్ట్రానికి అవసరమన్న విషయాన్ని వివరించి చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిని ఆశీర్వదించాలని, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడేలా ప్రజలు దీవించాలని కోరారు. పదో వార్డు కౌన్సిలర్ తుమ్మల త్రివేణి, పార్టీ ప్రచార కార్యదర్శి ఉల్సా పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

పది బైక్‌లు స్వాధీనం

ఆత్మకూరు: మండలంలోని మహిమలూరు, బసవరాజుపాళెం, రామస్వామిపల్లి గ్రామాల మధ్య పొలాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎస్సై ముత్యాలరావు శుక్రవారం సాయంత్రం దాడి చేశాడు. అయితే కోళ్లతో సహా పందెం రాయుళ్లు పరారవ్వడంతో పొలాల్లో పార్కు చేసి ఉన్న పది బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.

జగనన్న పాలనలో పేదలకు మేలు

- సంక్షేమాభివృద్ధికి రూ.13.62 కోట్లు
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

చేజర్ల: రాష్ట్రంలో పేద వర్గాలకు మరోమారి మేలు జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని, ప్రజలు ఆశీర్వాదాలతో సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టడం ఖాయమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నెర్నూరు, కొలపనాయుడుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్రను నిర్వహించారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రమంతా తిరిగి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ శాశ్వత భవనాలను ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడానికి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. నెర్నూరు, కొలపనాయుడుపల్లి గ్రామాల్లో డీబీటీ రూపంలో 2925 మంది లబ్ధిదారులకు రూ.8.99 కోట్లు అందజేమన్నారు. నాన్ డీబీటీ రూపంలో రూ.4.63 కోట్లు అందజేశామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 10 అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు నిధులతో వీటిని ప్రారంభించి పూర్తి చేశామన్నారు. రెవెన్యూ వ్యవస్థలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలతో 504 మంది రైతులకు సంబంధించి 630 ఎకరాల్లో సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. నెర్నూరు, కొలపనాయుడుపల్లి గ్రామాల్లో త్వరలో ఆర్‌ఓ ప్లాంటును ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసిన సీఎం జగనన్నను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కొమ్మి సిద్దులనాయుడు, పెంచలరెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రవీంద్ర నాయుడు, శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫి, ఎంపీటీసీ చెంచులక్ష్మమ్మ, సర్పంచ్‌లు కొమ్మల నరసయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రూ.లక్షల విలువైన స్థిరాస్తి


మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

- ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి
- ఇళ్ల పట్టాల పంపిణీ

ఆత్మకూరు: పేదలకు రూ.లక్షల విలువైన స్థిరాస్తిగా ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన లబ్ధిదారులకు మున్సిపల్ ఎంజీఆర్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే శుక్రవారం ఇళ్ల పట్టాలు పంపిణీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంతింటి కలను నిజం చేసేందుకు జగనన్న పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు లబ్ధిదారుల పేరుతో పట్టాలను రిజిస్ట్రేషన్లు చేయించి అందజేయడం మంచి పరిణామమన్నారు. నియోజకవర్గంలో 4,219 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కుటుంబాలతో సహా వచ్చి పేదలు ఆ పట్టాలను అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. జగనన్న లేఅవుట్లతో కొత్త ఊళ్లే ఏర్పడనున్నాయని, ప్రతి పేద వాడికి ఇల్లు లభించనుందని, ఇది అభివృద్ధి కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్లు అయిన పట్టాలకు బ్యాంకులు రుణాలు సైతం అందిస్తాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన, మాట తప్పని జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద మనస్సుతో దీవించాలని, రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ విజయం సాధించేలా ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, కమిషనర్ షేక్ ఫజులుల్లా, పార్టీ నాయకులు, జేసీఎస్ పట్టణ, రూరల్ కన్వీనర్లు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వల్లభనేని రాజేంద్రనాయుడు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సొసైటీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, వాసిపల్లి లక్ష్మీరెడ్డి, కలాం, జమీర్, కామాక్షయ్య నాయుడు, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలి

- 'వలంటీర్లకు వందనం'లో మేకపాటి


వలంటీర్లను సన్మానిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు

ఉదయగిరి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్లు కీలకపాత్ర పోషించి ప్రజలకు మేలు చేసే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకునేందుకు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం వలంటీర్లకు పురస్కారాల ప్రదానం జరిగింది. ఆయన మాట్లాడుతూ 57 నెలల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు పేదలకు అందజేశారన్నారు. ఈ పథకాలు అందించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన వలంటీర్లు లబ్ధిదారులకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించి వచ్చే ఎన్నికల్లో సరైన విధంగా ఓటు వేసే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. ఏ మాత్రం చిన్న పొరపాటు జరిగి ప్రభుత్వం మారితే ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదముందన్న విషయాన్ని లబ్ధిదారులకు వివరించాలన్నారు. ఎన్నికల్లో సైనికుల్లాగా పనిచేసి మళ్లీ జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుంటే వలంటీర్ల జీతాలు రెట్టింపు కావడంతో పాటు ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలు మెరుగ్గా అందిస్తారన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీకి మధ్యవున్న తేడాను ప్రజలకు వివరించాలన్నారు. మండలంలోని 193 మంది వలంటీర్లకు సేవారత్న, సేవామిత్ర, సేవావజ్ర పురస్కారాల ద్వారా రూ.29.7 లక్షల నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ పి సామ్రాజ్యం, ఎంపీటీసీలు పెదమస్తాని, గొల్లపల్లి తిరుపతి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వినయ్‌రెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, కల్లూరు కృష్ణారెడ్డి, జి.శ్రీనివాసులురెడ్డి, కె.రమణారెడ్డి, ఎం.వెంకటసుబ్బారెడ్డి, ఎం.వీరారెడ్డి, జి.వెంగళరెడ్డి, గౌస్‌మొహిద్దీన్, ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, తదితరులున్నారు.

మహిళా మార్ట్‌లతో ఆర్థిక భరోసా

కావలి: మహిళల ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న మహిళా మార్ట్‌లకు శ్రీకారం చుట్టిందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఎస్‌ఎంఎం ప్రభావతి అన్నారు. ఆమె పట్టణంలోని మహిళా మార్ట్‌ను శుక్రవారం సందర్శించారు. అనంతరం కావలి మెప్మా కార్యాలయంలో మహిళలతో సమావేశమై మహిళా మార్ట్‌ల నిర్వహణపై పలు సూచనలు చేశారు. మహిళలు సమష్టి కృషితో విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా మార్ట్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేత


ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్

అనుమసముద్రంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థతో లబ్ధిదారులు ఎక్కడున్నా వారికి ఠంఛన్‌గా 1వ తేదీ పింఛన్ అందుతోంది. ఏఎస్‌పేట మండలం గుడిపాడు ఎస్సీ కాలనీకి చెందిన కొప్పోలు లక్ష్మమ్మ కొన్నిరోజులుగా ఆత్మకూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామానికి చెందిన వలంటీర్ ఆదినారాయణ ఆత్మకూరులోని వైద్యశాలకు వెళ్లి ఆమెకు పింఛన్ అందజేశారు.

ఎంఈఓ కార్యాలయానికి బీరువా వితరణ


ఎంఈఓకు బీరువా అందజేస్తున్న దాత అశోక్‌కుమార్

ఉదయగిరి: స్థానిక ఎంఈఓ కార్యాలయానికి పట్టణంలోని స్టేట్‌పేట ఏబీఎం ఎయిడెడ్ పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు లక్కినేని అశోక్‌కుమార్ బీరువాను శుక్రవారం ఎంఈఓ షేక్ మస్తాన్‌వలికి అందించారు. ఆయన మాట్లాడుతూ ఎంఈఓ కార్యాలయంలో రికార్డులు భద్రపరుచుకునేందుకు తన తండ్రి దివంగత లక్కినేని సత్యప్రకాష్ జ్ఞాపకార్థం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ


ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర

జలదంకి: ఎంపీడీఓగా కే రామచంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గూడూరు ఎంపీడీఓగా పనిచేస్తున్న ఆయన్ను జలదంకికి బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఎంపీడీఓగా పని చేస్తున్న కే రాజశేఖర్‌రావు గూడూరు ఎంపీడీఓగా బదిలీపై వెళ్లారు.

యువతిపై లైంగిక దాడియత్నం

ఆత్మకూరు: బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న ఓ యువతిపై ఒక యువకుడు లైంగిక దాడి చేసేందుకు యత్నించాడు. ఈ సంఘటన మండలంలోని కరటంపాడు సమీపంలో గురువారం రాత్రి జరిగింది. సీఐ జి వేణు, ఎస్సై కె ముత్యాలరావు సమాచారం మేరకు.. మర్రిపాడు మండలం డీసీపల్లికి చెందిన దుగ్గిరెడ్డి లక్ష్మణ్ జులాయిగా తిరుగుతుండేవాడు. ఈ క్రమంలో సమీప గ్రామానికి చెందిన యువతితో పరిచయం అయింది. అతని చేష్టలతో విసిగి దూరంగా పెట్టింది. అయితే ఆమెపై పగ పెంచుకున్న లక్ష్మణ్ ఆ యువతి బంధువుల ఇంటికి వెళ్లిన విషయం తెలుసుకుని అక్కడకు వెళ్లి ఆమెను బెదిరించాడు. దీంతో ఆమె స్వగ్రామానికి వెళ్లేందుకు బస్సులో గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో నెల్లూరుపాళెంకు చేరుకుని తన సోదరుడికి ఫోన్ చేసింది. ఈలోగా లక్ష్మణ్ అక్కడకు చేరుకొని ఆమెను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని కరటంపాడు మార్గంలో పొలాల వద్ద ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆమెపై లైగింక దాడి చేయబోగా ఆమె కేకలు వేయడంతో అతను పరారయ్యాడు. పెనుగులాటలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. సోదరుడి సహాయంతో ఆమె ఇంటికి చేరుకుంది. ఆమె దగ్గర మూడున్నర సవర్ల బంగారు నగలు సైతం లక్ష్మణ్ తీసుకున్నాడని పోలీసులు తెలిపారు. శుక్రవారం ఆమె చికిత్స కోసం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చేరింది. సీఐ, ఆత్మకూరు, మర్రిపాడు ఎస్సైలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

అల్లూరు: మండలంలోని పురిణి, గ్రద్దగుంట సచివాలయాలను ఎంపీడీఓ జ్యోతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల ఈకేవైసీ పెండింగ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని వలంటీర్లకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2 సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీకాంత్, శ్రావణ్, వలంటీర్లు పాల్గొన్నారు.

జగన్ సీఎం అయితే రెట్టింపు పథకాలు


మహిళలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటున్న రాజగోపాల్‌రెడ్డి

- ఉదయగిరి సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి

దుత్తలూరు: మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని, ఆయన వస్తేనే ప్రజలకు రెట్టింపు మేలు జరుగుతుందని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటంపేట వీరాంజనేయస్వామి ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విజయ సంకల్ప యాత్ర ప్రారంభించారు. వెంకటంపేట, పాపంపల్లి, నందిపాడు, బొటికర్లపాడు, రెడ్డదిన్నె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నలభై ఏళ్లగా ఉదయగిరి నియోజకవర్గంతో మేకపాటి కుటుంబానికి అనుబంధం ఉందన్నారు. ఉదయగిరి ప్రజలకు మన సొంతం, వారికి ఎంతో రుణపడి ఉన్నామని, వారికి సేవ చేయాల్సిన బాధ్యత మనపై ఉందని తన సోదరుడు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి తెలిపారన్నారు. తాను అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిస్తానన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండబట్టే ప్రజలు ప్రస్తుతం సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. గతంలో పింఛన్లు కావాలంటే ఎంత ఇబ్బందిపడే వారే ప్రజలందరికీ తెలుసన్నారు. కానీ ఈ రోజు తెల్లవారుజామునే గడప గడపకూ వెళ్లి పింఛన్లు అందజేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల ప్రజల అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్ దయార్ద్ర హృదయుడని, అటువంటి పాలనను మళ్లీ తెచ్చుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తనను మంచి మెజారిటీతో గెలిపించి తద్వారా జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. చంద్రబాబు తన 14 ఏళ్ల అధికారంలో ఉండి ఒక్క పథకం అమలు చేయలేదన్నారు. కనీసం పేదవాడికి మేలు జరిగే ఏ పథకం ప్రవేశ పెట్టలేదన్నారు. ఎవరి హయాంలో పేదవాడికి లబ్ధిచేకూరిందో ప్రజలందరికీ స్వయంగా తెలుస్తోందన్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తారని, అటువంటి వారిని నమ్మితే మళ్లీ ప్రజలకు గుండుసున్న అని అన్నారు. 2014లో అలివికాని హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. అటువంటి వారికి మరోసారి ఓటేసి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు తుమ్మల వెంగయ్యచౌదరి, మండ్ల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, వెంకటంపేట, పాపంపల్లి సర్పంచ్‌లు పెరుమాళ్ల సుజాత, కనసాని ఆదెమ్మ, ఎంపీటీసీ ఎస్తేరమ్మ, నాయకులు వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎల్‌పీ మాలకొండారెడ్డి, సుబ్బారెడ్డి, దశరథరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, మౌలాలి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని 6వ వార్డులో టీడీపీ పూర్తిగా ఖాళీ అయిపోయింది. ఆ పార్టీకి చెందిన వార్డు ఇన్‌చార్జి సహా కార్యకర్తలు, నాయకులు, సానుభూతి పరులంతా ఒకేసారి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. 6వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కత్తి సుధాకర్, నాయకులు చెంచురామయ్య, చంటితో పాటు పలువురు కార్యకర్తలు, సానుభూతిపరులు వంద కుటుంబాలు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డితోనే కావలి అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

నేక్ సంస్థకు నూతన భవనానికి వినతి


మేకపాటికి వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

ఉదయగిరి: ఉదయగిరిలో నేక్ సంస్థకు నూతన భవనం ఏర్పాటు చేయాలని ఆ సంస్థ నిర్వాహకులు శుక్రవారం ఉదయగిరిలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బీసీ బాలుర వసతి గృహంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఉచిత శిక్షణ కార్యక్రమం నేక్ సంస్థ ద్వారా ఇస్తున్నామన్నారు. అయితే ఎన్నికల నేపథ్యంలో ఆ భవనాన్ని ఖాళీ చేయాలని ఎన్నికల అధికారులు ఆదేశించారన్నారు. ప్రస్తుతం ఆ కేంద్రంలో వివిధ రకాల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణా కేంద్రాన్ని మార్పు చేస్తే శిక్షణ పొందుతున్న వారు ఇబ్బందులు పడతారన్నారు. త్వరితగతిన భవనం ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన రాజగోపాల్‌రెడ్డి ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అశోక్, ప్రకాశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం


మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కలిగిరి: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం నిర్వహించారు. మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించినప్పుడే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు. నిరంతరం పోరాటాలు చేసి అమరవీరుల త్యాగాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నందిపోగు వెంగళరావు, రోడ్డా హజరత్, బొర్రా వెంగయ్య, కూనిపోగు ఇర్మియా, శ్రీనివాసులు, మోజేష్, సునీల్‌కుమార్, రాజు, లక్ష్మీనరసింహ, దేవరాజ్, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సమాలోచనలు


చర్చించుకుంటున్న నేతలు

ఉదయగిరి: స్థానిక మండల పరిషత్ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం మూలె వినయ్‌రెడ్డి అధ్యక్షతన మండలంలోని ముఖ్యమైన వైఎస్సార్‌సీపీ నేతల సమావేశం జరిగింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామాల వారీగా పార్టీ బలాలు, బలహీనతలపై చర్చలు జరిపారు. మండలంలో అత్యధిక మెజారిటీ తీసుకొచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కూడా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్యమైన వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.